నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 23, జూన్ 2024 | 16 పేజీలు




# పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

- డిఏఓ పరీక్షకు 2025 మంంది అభ్యర్థులు
- హెచ్‌డబ్ల్యూఓ పరీక్షకు 2,780 మంది అభ్యర్థులు
- కోదాడ, సూర్యాపేటలో పరీక్షా కేంద్రాలు
- పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు
- అభ్యర్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం




16లో...

# ఆరుద్ర వచ్చినా అడ్రస్ లేని వానలు

## ఆకాశం వైపు చూస్తున్న రైతన్నలు

- అందని వానాకాలం రైతు బంధు
- రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం నిర్ణయం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం
- వర్షాలు లేక ప్రత్యామ్నాయ మార్గాలపై రైతుల దృష్టి
- వర్షాలు కురవాలని రైతుల వేడుకోలు



వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : ఆరుద్ర కార్తె ప్రవేశించిందంటే వర్షాలు దంచి కొడతాయని ప్రతి ఒక్కరి నమ్మకం. వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తారు. మృగశిర కార్తె ముగిసి ఆరుద్ర ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆలోచనలో పడ్డారు. గత సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతన్న తిరిగి అవే పరిస్థితిలో ఏర్పడతాయా అని ఆందోళన చెందుతున్నారు. గత 20 రోజులుగా భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఆశిస్తే మామూలు వర్షాలు కురుస్తుండడంతో వానాకాలం వ్యవసాయ పనుల ప్రారంభానికి ఉపయోగపడటం లేదు. దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచారు. జీలుగు విత్తనాలు చల్లారు. ప్రభుత్వం కూడా వానాకాలం పంటలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. విత్తనాలను అందుబాటులో ఉంచింది. విత్తనాల ధరలను, పంటల కొనుగోలు సంబంధించి మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. వర్షాలు అదునులో కురవకపోతే ఆలోచనలో పడ్డ రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. వ్యవసాయ బావులు, బోర్ల నిర్మాణం చేపడుతున్నారు.





# ఆడిట్‌పై అనుమానాలెన్నో..?

- మింగిన ఎరువును కక్కించేది ఎప్పుడో ?
- రికవరీలో అంతులేని జాప్యంపై అనుమానాలు ఎన్నో ?

2లో...

భువనగిరి, ప్రభాతవార్త : వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలందించే సహకార సంఘాల్లో జరిగే ఆదాయ వ్యయాలపై నిర్వహించే ఆడిట్ వ్యవహారాలపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 సహకార సంఘాలు ఉండగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 01 నుంచి మరుసటి సంవత్సరం మార్చి 31 లోపు సహకార సంఘాల్లో నిర్వహించే ఆదాయ వ్యయాలపై జిల్లా సహాయ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు ఆడిట్ నిర్వహించడం ఆనవాయితీ. నిబంధనలను తుంగలో తొక్కి ఆదాయ వ్యయాలపై ఖర్చు చేస్తే బాధ్యులపై కొరడా ఝులిపించే అవకాశాలపై ఆడిట్ అధికారుల చేతిలోనే ఉంది. ఇదిలా ఉండగా వ్యవసాయ రైతాంగానికి అందుబాటులోనే ఎరువులను అందించాలని సంకల్పంతో పీఏసీఎస్ కేంద్రాల ఆధ్వర్యంతో గత కొంతకాలంగా ఎరువుల పంపిణీకు శ్రీకారం చుట్టారు. ఇక్కడే అసలి సమస్య ఎదురవుతుంది. లక్షల రూపాయలతో దిగుమతి చేసుకునే ఎరువులను అడ్డగోలుగా తన అనుకూల వ్యక్తుల ద్వారా బయటకు సరఫరా చేసినా సదరు ఎరువుల విక్రయాలకు సంబంధించిన నగదు పీఏసీఎస్ కేంద్రాలలో జమకు నోచుకోని సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో లేకపోలేదు.



- కొత్త కొత్త పంధాలతో మోసం చేస్తున్న సైబర్ మోసగాళ్లు
- లక్షలాది రూపాయలు బ్యాంకు ఖాతాల నుండి మాయం

# సైబర్ నేరగాళ్లతో బెంబేలెత్తుతున్న ప్రజలు

నేరేడుచర్ల, ప్రభాతవార్త : కొత్త కొత్త పంథాలతో సైబర్ నేరగాళ్లు మోసం చేస్తూ ప్రజల ఖాతాల నుండి లక్షలాది రూపాయలు కొట్టేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఫోన్ కాల్ ద్వారా, వీడియో కాల్ ద్వారానో మాయ మాటలు మాట్లాడుతూ నమ్మకం కలిస్తూ అయోమయానికి గురి చేస్తూ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులను కొల్లగొడుతుండటంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇటీవల నేరేడుచర్ల పట్టణంలో దృష్టికి వచ్చిన ఐదుగురి వ్యాపారస్తుల ఖాతాల నుండి సుమారు రూ.5 లక్షలు సైబర్ నేరగాళ్లు కొట్టి వేసినట్లు తెలుస్తోంది. నేను ఏఎస్ఐని మాట్లాడుతున్నా మా ఎస్ఐ కూతురుకి ఆరోగ్యం బాగాలేదని రూ.75 వేలు, మరొకరి వద్ద క్రెడిట్ కార్డు కాలపరిమితి ముగుస్తుందని లింక్ పంపిస్తాను దీని ద్వారా రెన్యువల్ చేసుకోండని రూ.1.50 లక్షలు, సిమ్‌కార్డుల కాలపరిమితి ముగుస్తుందని మీ ఫోన్ పే ద్వారా గానీ, యోనో యాప్ ద్వారా గానీ డబ్బులు చెల్లించి రెన్యువల్ చేసుకోమని

2లో...


ఐకాన్ | సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
న్యూరో | కార్డియో | ఆర్థో | గ్యాస్ట్రో | యూరాలజి
గ్యాస్ట్రో క్యాంప్
20-05-2024 నుండి 30-06-2024 వరకు
మన ఐకాన్ హాస్పిటల్ నందు
అన్ని గ్యాస్ట్రో, జనరల్ సర్జరీలు ఉచితం
మందులు, టెస్టుల ఖర్చు అదనం
ఆరోగ్యశ్రీ EHS సేవలు అందుబాటులో కలవు
గ్యాస్ట్రో ఓపి ఉచితం
ప్రభుత్వ ఆసుపత్రి వెనుక, ఆర్.టి.సి. కాలనీ, నల్లగొండ
Cell: 7842157372, 8367283674

# ఆరుద్ర వచ్చినా అడ్రస్ లేని వానలు

మొదటి పేజీ తరువాయి

అదును దాటిన తర్వాత వర్షాలు కురవకపోతే నష్టపోతామని భావించిన రైతులు ముందు జాగ్రత్తగా ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. ఆరుద్ర కరుణిస్తే దరిద్రం పోతుందని, ఆరుద్ర వాన ఆదాయాలను కల్పిస్తుందని అంటారు. పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడంతో రైతులకు పాలు పోవడం లేదు. ఎలాగైనా వ్యవసాయ పనులు ప్రారంభించాలని ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు వానాకాలం వరి సాగుకు సిద్ధమయ్యారు. వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 4,66,300 ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించారు. నల్లగొండ జిల్లాలో 5,10,200 ఎకరాల్లో వరి సాగు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,91,776 ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు విత్తనాలను కూడా సిద్ధంగా ఉంచారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వము వానాకాలం రైతు బంధు పథకం కింద సాయం ఇంతవరకు అందజేయలేదు. ముందుగా 5 ఎకరాలలోపు ఉన్న రైతులకు రైతుబంధు సాయం అందజేయనున్నారు. అవి కూడా రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో ఎదురుచూస్తున్నారు. ఒకవైపు వర్షాలు లేక మరోవైపు రైతుబంధు సాయం అందక రైతులు అయోమయంలో పడ్డారు. రైతుబంధు పెట్టుబడ సాయం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రభుత్వము తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్యకాలంలో రుణాలు తీసుకున్నవారి వివరాలను సేకరిస్తున్నారు. సదరు కట్ ఆఫ్ తేదీలలో రుణాలను రెన్యూవల్ చేసుకున్న రైతుల వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాల వారీగా లెక్కలను తీసిన తర్వాత సబ్ కమిటీ పరిశీలించి విధివిధానాలను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రూ.2లక్షల రుణమాఫీకి 31 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏకకాలంలో రుణమాఫీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతు భరోసా విధివిధానాలపై ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారు. కమిటీ రైతు సంఘాల ప్రతినిధులు, ప్రతిపక్ష నేతలతో చర్చించి జూలై 15 నాటికి నివేదిక సమర్పించనుంది. 2022 మే 6న వరంగల్ వేదికగా లక్షలాదిమంది తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు రెండు మూడు రోజుల్లో ప్రకటించనున్నారు. ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలిగేలా రుణమాఫీ చేయనున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.2లక్షల రుణమాఫీ విషయంలో పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలగనుంది. ఇప్పటికే బ్యాంకర్ల నుండి వివరాలను సేకరించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 లక్షల మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తించే అవకాశం ఉంది. అధికారులు సేకరించిన వివరాల ప్రకారం రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి లెక్కలు రానున్నాయి. ప్రభుత్వము రూ.2 లక్షల రుణమాఫీకి నిర్ణయించడంతో అధికారులు రైతుల వివరాలను సేకరిస్తున్నారు. ఏ ఏ బ్యాంకుల నుండి రైతులు ఎంత మొత్తంలో రుణాలు తీసుకున్నారు, ఎంత చెల్లించారు, 2 లక్షల రుణమాఫీకి ఎంతమంది అర్హులు అనే వివరాలను బ్యాంకుల వారీగా తెప్పించుకుంటున్నారు. రైతుబంధు పెట్టుబడి సాయం ఎంత మంది తీసుకుంటున్నారు. పాస్ పుస్తకాలు ఉండి రైతుబంధు పొందని వారి వివరాలు, రెన్యూవల్ చేయించుకున్న వారు తదితర వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా సమాచారం సేకరించిన అధికారులు రెండు మూడు రోజుల్లో సమగ్ర వివరాలను ప్రకటించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. కాగా ఈ వానాకాలంలో అదునులో పంటలు సాగు చేయాలని అనుకున్న రైతులకు వర్షాలు వెనకక్కి పోవడంతో వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఆరుద్ర కార్తె లోనైనా మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతున్నారు.

# ఆడిట్‌పై అనుమానాలెన్నో..?

మొదటి పేజీ తరువాయి

మింగిన ఎరువులను సంబంధిత బాధ్యుల నుంచి కక్కించేందుకు సంబంధిత అధికారులు మీనామేషాలు లెక్కిస్తున్నారే తప్ప ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాలను రికవరీ చేయడంలో జరుగుతున్న అంతులేని జాప్యంపై అనేక అనుమానాలు తావిస్తున్నాయి. వాస్తవంగా సహకార కేంద్రాల ద్వారా ఎరువులను అమ్మే నగదులను ఏ రోజుకు ఆ రోజు పీఏసీఎస్ సేవింగ్ ఖాతాలో సదరు డబ్బులను జమ చేయాల్సిన అధికారులు పీఏసీఎస్ కేంద్రాలలోనేబస్తాలు ఎగుమతి చేయనట్లు తప్పుడు గణాంకాలు సృష్టించి ఆడిట్ అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. జిల్లా పరిధిలోని ఒక సహకార సంఘంలో సుమారుగా రూ.11లక్షలు విలువ చేసే ఎరువులను స్వాహా చేశారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. బాధ్యుల నుంచి సదరు డబ్బులను రికవరీ చేయాల్సిన అధికారులు సైతం అటువైపు దృష్టి సారించకపోతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఏటా ప్రభుత్వం సహకార సంఘాలకు లక్షలాది రూపాయలు విడుదల చేస్తున్నా ఆదాయ వ్యయాలపై నిక్కచ్చిగా ఆడిట్ చేయాల్సిన అధికారులు సైతం మొక్కుబడిగా చూస్తుండడంతో జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాటగా అనే తంతుగా మారడంతో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని సహకార సంఘాల్లో నిబంధనలను విస్మరించి తప్పుడు గణాంకాలు సృష్టించి బాధ్యుల నుంచి రికవరీ చేయాలంటూ ఆడిట్ అధికారులు ఆడిట్ రిపోర్టుల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికి ఏండ్లు గడిచిపోతున్నా బాధ్యుల నుంచి నయా పైసా వసూలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రభుత్వం ఒక వైపు సహకార సంఘాల ద్వారా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలందించేందుకు ఒకవైపు ఎరువులు, విత్తనాలతో పాటు మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు వచ్చజెండా ఊపింది. సహకార సంఘాలకు రైతుల నుంచి వసూలు చేసినా బకాయి రుణాలతో పాటు ఎరువులు అమ్మగా వచ్చిన డబ్బులను ఎప్పటికప్పుడు సహకార కేంద్రాల్లోని సేవింగ్ ఖాతాలో జమ చేయకుండా ఓచర్లు సృష్టిస్తూ ఇంటలెక్ట్ ఆన్‌లైన్ సేవల్లో ఆదాయ వ్యయాలు చూపుతూ ఆడిట్ అధికారులను సైతం తప్పుదారి పట్టిస్తున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం సహకార సంఘాలకు విడుదల చేస్తున్న నిధులు ఏ మేరకు క్షేత్రస్థాయిలో వినియోగించుకుంటున్నారో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయకపోతున్నందునే నిధుల దుర్వినియోగం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా వాస్తవంగా ఏ రైతు అయితే సహకార సంఘాల్లో దీర్ఘకాలిక, పంట రుణాలు పొంది తిరిగి తమ అవసరాల నిమిత్తం సదరు రుణాలు చెల్లించి తమ ఖాతాలను క్లోజ్ చేసుకున్నప్పటికి రైతులు చెల్లించిన డబ్బులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో ఏర్పాటు చేసుకున్నా బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా బ్యాంకు సిబ్బంది ఇతర అవసరాలకు వినియోగించుకున్నట్లు ఓచర్లు సృష్టిస్తున్నారే తప్ప నిబంధనలు పాటించిన సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని సొసైటీలలో లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి ఆర్థిక సంవత్సరంలో నిర్వహించే ఆడిట్‌లో ఎటువంటి వత్తిళ్ళకు తావు ఇవ్వకుండా నిబంధనల మేరకు ఖర్చులు చూపించని అధికారులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే. ఏండ్ల తరబడి నుంచి ఎరువులను మింగిన డబ్బులను బాధ్యుల నుంచి ఏ మేరకు కక్కిస్తారో వేచి చూడాల్సిందే.

# సైబర్ నేరగాళ్లతో బెంబేలెత్తుతున్న ప్రజలు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు అప్రమత్తంగా ఉంటున్నప్పటికీ పోలీస్ శాఖ ద్వారా ఇతర స్వచ్ఛంద సంస్థలు, సామాజిక మాధ్య మాల ద్వారా సైబర్ నేరగాళ్లతో మోసపోవద్దని ప్రచారం చేస్తున్నప్పటికీ సైబర్ మోసగాళ్లు రకరకాలుగా వివిద పద్దతుల్లో మోసం చేస్తూ ప్రజల డబ్బులను కొల్లగొడుతున్నారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న క్రమంలో వ్యాపారస్తులు బ్యాంకులో నిల్వలు ఉంచుకోవలసిన పరిస్థితి ఉండగా దీనిని ఆసరాగా చేసుకొని గమనించిన సైబర్ మోసగాళ్ళు వ్యాపారులు పని ఒత్తిడిలో కానీ, ఇతర పనుల్లో ఉన్న సమయంలో ఫోన్ కాల్ చేసి ఏదో రకంగా ఫోన్‌ను హ్యాక్ చేయడం, ఓటిపిలు చెప్పించుకోవడం, రకరకాలుగా మోసం చేసి బ్యాంకుల్లో డబ్బులను డ్రా చేస్తుండటంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. సైబర్ నేరగాళ్లతో మోసపోయిన బాధితులకు ఎక్కడ ఫిర్యాదు చేయాలో అవగాహన లేకపోవడంతో ఆలస్యం చేస్తుండటం వల్ల బ్యాంకు ఖాతాల నుండి కోల్పోయిన డబ్బులు తిరిగి పొందలేకపోతున్నారు. సైబర్ నేరగాళ్లతో మోసపోయిన బాధితులకు సత్వరమే చర్యలు తీసుకునే విదంగా పోలీస్‌శాఖ సేవలందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈశ్వరమ్మను చిత్రహింసలు పెట్టిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

దినసరి కూలి పెంచమని అడిగినందుకు చిత్రహింసలా..

నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త : చెంచు మహిళ ఈశ్వరమ్మను చిత్రహింసలు పెట్టి పైశాచికంగా వ్యవహరిస్తూ ఘాతుకానికి పాల్పడిన కామాంధులను కఠినంగా శిక్షించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెంచుల భూములను కౌలుకు తీసుకుని వాళ్ళనే వెట్టి బానిసలను చేసి దినసరి కూలి పెంచమన్నందుకు కాంగ్రెస్ మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో ఇంతటి ఘాతుకానికి పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.చెంచు మహిళ క్యాటాజు ఈశ్వరమ్మను అక్రమంగా నిర్బంధించి 10 రోజులపాటు అత్యాచారానికి పాల్పడిన చిత్ర విచిత్రమైన హింసలు పెడుతూ పైశాచికంగా ప్రవర్తించి అఖరికి డజిల్‌లో ముంచిన బట్టను మానంలో పెట్టి తగలబెట్టి సభ్యసమాజం తలదించుకునేలా పాల్పడిన ఘాతుకానికి కారకులు అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మంత్రి అండదండలతో ఇసుక మాఫియా నడుపుతున్న బండి వెంకటేశ్ మరియు ఇతరులను కఠినంగా శిక్షించకుంటే ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు.

# రైతులను మభ్య పెడుతున్న ముఖ్యమంత్రి

రైతుబంధు పై ఇచ్చిన హామని నెరవేర్చాలి - చిరుమర్తి



నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాటతో రైతులను మభ్యపెడుతున్నారని, సరైన విధానాలు లేకుండా తేదీలను మారుస్తూ ఉన్నారు కానీ రుణమాఫీపై శ్రద్ధ చూపడంలేదని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు ఏ ఒక్క బ్యాంకులో కూడా రైతులకు 2 లక్షల రుణాలను ఇచ్చిన దాఖలాలే లేనప్పుడు 2 లక్షల రుణమాఫీ అంటూ రైతులను మభ్యపెడితే చూస్తూ ఊరుకోమని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి నవ్వడంలోనే ముఖ్యమంత్రి వ్యంగ్యం తెలుస్తుందని ఆయన అన్నారు.గత 9 సంవత్సరాలుగా కేసీఆర్ రైతులకు రైతు బంధు అందిస్తుండగా ఇప్పుడు ప్రభుత్వం మాత్రం అందించలేకపోతుందని, అప్పుడు 10 వేలు ఇస్తుంటే తాము 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 7 నెలలుగా దానిని పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు.అంతేకాకుండా రైతులు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయకుండా వాటిపై ఇప్పటివరకు అధికారులు మంత్రులతో సమీక్ష నిర్వహించలేదని, ఇదివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించినా ఇప్పుడు మాత్రం ఎందుకు కరెంటు ఇవ్వడంలేదని ఆయన ప్రశ్నించారు.అకాల మరణం చెందిన రైతులకు భీమా సౌకర్యాన్ని కూడా నిలిపివేశారని, దానిని వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం అందించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.7 నెలలు గడుస్తున్నా వర్షాకాలం వచ్చినా ఇంతవరకు పెట్టుబడి సాయం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాయమాటలు నమ్మి అధికారం అదించిన రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, కక్షసాధింపు చర్యలు, బెదిరింపులపై శ్రద్ధ తగ్గించి వెంటనే ప్రజల శ్రేయస్సు కోసం పాలనపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఎద్దేవ చేశారు.సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేని క్లీనిక్స్ మూసివేత







చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

జుప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాలు ఆస్పత్రులు, క్లీనిక్‌లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥పాపారావు ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారులు శనివారం చౌటుప్పల్‌లో మెరుపు దాడులు నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం అనుమతులు లేని సాయిరాం ఎముకల ఆస్పత్రి, ప్రియాంక ఎముకల ఆస్పత్రి, సంజీవిని ఫిజియోథెరపీ, అర్వ మొలల ఆస ృత్రిలను తనిఖీ చేసి సీజ్ చేశారు. అర్హత గల డాక్టర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అర్హత లేని వైద్యుల చేత ప్రజల జీవితాల్లోతో చెలగాటమాడుతున్నారని ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ఎల్.యశోద, డా॥సుమన్ కల్యాణ్, కాటం రాజు తదితరులున్నారు.

# సర్వసభ్య సమావేశాలను నిర్వహించడంలో నిర్లక్ష్యం చేసినందుకు చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం రద్దు

నూతన పర్సన్ ఇంచార్జ్ కమిటీని ప్రకటించిన డిసిఓ ప్రవీణ్ కుమార్

చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ సహకార సంఘంలో గత నాలుగేళ్ల కాలంలో సంఘం సర్వసభ్య సమావేశాలను నిర్వహించడంలో నిర్లక్ష్యం చేసిన చైర్మన్, సభ్యులను పూర్తిగా రద్దు చేస్తూ జిల్లా సహకార అధికారి (డిసిఓ) ప్రవీణ్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సహకార సంఘంకు చింతల దామోదర్‌రెడ్డి చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లుగా బోరెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దుర్గం కిష్టయ్య, దబ ప్రతి వెంకన్న, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్‌రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూరా, దొడి బాలరాజు, దుబ్బాక శశిధర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. గత నాలుగేళ్ల నుంచి సహకర సంఘంకు సర్వసభ్య సమావేశాలు నిర్వహించడంలో చైర్మన్ దామోదర్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఏ సమావేశానికైనా సరైన ఫోరం లేకపోవడంతో సహకార సంఘాన్ని పూర్తిగా రద్దు చేసినట్లు డిసిఓ ఉత్తర్వులు జారీ చేశారు.



సహకర సంఘం నూతన చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్

చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం అడహాక్ కమిటీ చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్‌ను నియమిస్తూ డిసిఓ ప్రవీణ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అడహాక్ కమిటీలో సభ్యులుగా బోరెం నర్సిరెడ్డి, దుర్గం కిష్టయ్య, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్‌రెడ్డి, బాతరాజు సాయిలులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంజయ్యగౌడ్‌ను సత్కరించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త



రైతులకు ఏ కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి బీబీనగర్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పోచంపల్లి చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. రైతుల ముఖాల్లో సంతోషాలను నింపే విధంగా సిఎం నిర్ణయం తీసుకోవడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేసిందన్నారు. రైతుల పక్షాన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, నారగోని మహేష్, బెండ ప్రవీణ్, కాసుల సత్య నారాయణ, సోమ ముత్యాలు, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎండి.మోహిన్, ఎలగల నరేందర్, సోమ గోపాల్, వీరేశం, రాళ్లబండి మహేష్, నాయకులు తదితరులున్నారు.

# టిడిపికి పూర్వ వైభవం తీసుకురావాలి : బడుగు

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ నియోజవకర్గ ఇంచార్జ్, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని తూఫ్రాన్‌పేట, మల్కాపురం, ధర్మోజిగూడెం గ్రామాల్లో శనివారం టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక స ంస్థల్లో టిడిపి సత్తాను చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తూఫ్రాన్‌పేట గ్రామ అధ్యక్షునిగా అర్జల అంజిరెడ్డి, మల్కాపురం గ్రామ అధ్యక్షునిగా బుర్ర ముత్యాలు, ధర్మోజిగూడెం గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రం యాదగిరిలను నియమించారు. ఈ సమావేశాల్లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు, గుమ్మడి అంజిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, పాశం రఘుపతి, సుంకరి జంగయ్య, గుర్రం నర్సింహా, గొంగిని కృష్ణతేజ, బోసి నర్సింహా, పేద నగేష్, సాదక్, అయోధ్య, సామట్ల భిక్షపతి, జాంగీర్, కృష్ణమూర్తి, బండారు శంకరయ్య, నర్సింహా, పిసాటి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

# అంగన్‌వాడీ హెల్పర్స్ సెంటర్‌లను శుభ్రంగా ఉంచుకోవాలి

: మున్సిపాలిటీ చైర్‌పర్సన్



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 22:** అంగన్‌వాడీ హెల్పర్స్ అంగన్‌వాడీ సెంటర్‌లను శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలను అమ్మ వలె జాగ్రత్తగా చూసుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఐసీడీఎస్‌ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ హెల్పర్స్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ సెంటర్‌లో పిల్లల నమోదు పెరిగే విధంగా హెల్పర్స్ పాత్ర కూడా ముఖ్యమని, పిల్లలకు కేంద్రంలో ఇచ్చే అహారం కూడా పరిశుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్‌లో ఈగలు, దోమలు ఎక్కువగా ఉండడం అహార పదార్థాలపై వాలడం వల్ల పిల్లలకు హానికలిగే క్రిములు ఉంటాయని కాట్టి తగినంత పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని సుధారాణి, ఎల్లమ్మ, సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్‌రమాదేవి, ఏపీఎమ్ కళావతి , అంగన్‌వాడీ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిహారంను పెంచాలని ఆర్డీఓకు గోకారం రైతుల వినతి

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని పెంచాలని కోరుతూ వలిగొండ మండలం గోకారం గ్రామ రైతులు శనివారం ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు ఆర్డిఓ కార్యాలయంలో శనివారం భూ పరిహారంపై ఆర్డిఓ సమక్షంలో రైతులతో సమావేశం నిర్వహించారు. గోకారం గ్రామ పరిధిలో ఎకరాకు రూ.11 లక్షల నష్ట పరిహారం తక్కువగా ఉందన్నారు. ట్రిపుల్ ఆర్‌లో కోల్పోయే భూములకు భూమి లేదా చౌటుప్పల్, హైద్రాబాద్ ప్రాంతాల్లో వెయ్యి గజాల ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని రైతులు ఆర్డిఓకు విన్నవించారు. రైతుల నుంచి వచ్చిన విన్నపాలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆర్డిఓ శేఖర్‌రెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో సేకరించనున్న సదరు భూముల్లో సర్వే చేసి పరిహారం అందించేలా చర్యలు



తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ సర్వేయర్ వెంకటయ్య, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ శర్మ, మాజీ సర్పంచ గుండు దానయ్య, తుర్కపల్లి మాధవి సురేందర్, రైతులు బోయపల్లి మల్లారెడ్డి, నారి వెంకటేశం, శ్రీకాంత్ తదితరులున్నారు.

# స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేశం

**బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలం లోని ముగ్దుంపల్లి గ్రామంలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్నాయని, ఉపాధి మాత్రం స్థానికేతరులకు కల్పించడం సరైంది కాదన్నారు. అదే విధంగా గ్రామాల్లో కాలుష్యం విచ్చల విడిగా పెరిగిపోయిందన్నారు. కాలుష్యాన్ని అరికట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రావణ్, భరత్, దప్పు బాలక్రిష్ణ, భార్గవ్, పెరుమాండ్ల శివ, సమీర తదితరులున్నారు.



# హాలియా మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 22:** హాలియా మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని శనివారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో పట్టణ అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్చించి అభివృద్ధి పనులను జరుపుటకు అమోదం తెలిపారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి 2024-25 అర్థిక సంవత్సర మునకు సంబంధించిన దుస్తులను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్య క్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళఅంజనేయులు, మున్సిపాల్ కమీషనర్ ఎమ్‌డీ మున్వర్‌అలీ, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, వర్ర వెంకటరెడ్డి, దేపావత్ ప్రసాద్‌నాయక్, మేనేజర్ అబ్దుల్ రషీద్, శానిటరీ ఇన్స్పెక్టర్ , మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చామలను సన్మానించిన నాయకులు

నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ద్వైద రవీందర్ ఘనంగా సన్మానించారు. శనివారం నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద ఆయనను కలుసుకుని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందించి ఆయన గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో మాజీ ఎంపిటిసి శిగ విష్ణు, మధుసుధన్ రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కోదాడ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడం వల్ల అవి వడ్డీకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్,



రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, కిసాన్ సెల్ వివిధ మండలాల అధ్యక్షులు గోపాల్, భూక్య రవి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల శ్రీను, అలీ భాయ్, మైలారి శెట్టి సాయి, సైదయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఉపేందర్ కుటుంబానికి అండగా ఎల్రక్టానిక్ మీడియా

**కోదాడ ప్రభాతవార్త:**



జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరమని, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన టీవీ రిపోర్టర్ ఉపేందర్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆయన స్వగ్రామంలో కుటుంబాన్ని పరామర్శించి రూ.11వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఎవరికైనా ఆపద వస్తే సంఘం తరపున ఎప్పుడు ముందుంటామని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికంటి లక్ష్మణ్, గంధం వెంకటనారాయణ, తోటపల్లిల నాగరాజు, నజీర్, చీమ శేఖర్, పవన్ కుమార్, సైదులు, శ్రీహరి, రామారావు, నజీర్, శ్రీనివాస్, అంజి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రం లీకేజీపై విచారణ జరపాలి

**నడిగూడెం,జూన్22, ప్రభాతవార్త :**

నీట్ పరీక్షప్రశ్నాపత్రం లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని సీపీయం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు, ప్రశ్నాపత్రాలలీకేజీలతో విద్యారుద్థలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దేశస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షను ఎంతో పకడ్బందీగా నిర్వహించాల్సింది పోయి నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని అన్నారు. లీకేజీలు, రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకుంటున్నందున పేపర్ లీక్ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

## అరెస్టులకు పాల్పడడం అన్యాయం

**నడిగూడెం,జూన్22, ప్రభాతవార్త :**

నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, అందు బాధ్యతలైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముట్టడికి ప్రయత్నించిన విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని యువజన సంఘాల జిల్లా కన్వీనర్ కే.నర్సింహారావు అన్నారు. నాయకులను అరెస్టు చేసి నిర్భందించడం సరైంది కాదని అన్నారు. 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. మంత్రి కిన్‌రెడ్డి ఇంటి ముట్టడిని శాంతియుతంగా నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకుని అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజీతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

## నార్లు పోస్తున్న రైతులు

**మునగాల ప్రభాతవార్త:**

వరి నాట్లు వేసేందుకు ముందస్తుగా మునగాల మండల రైతులు నార్లు పోసేందుకు సిద్ధమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో వాతావరణం అనుకూలిస్తున్నట్లు కనిపించడంతో బావులు, బోర్ల కింద రైతులు నారుమడి సిద్ధం చేసి వడ్లు చల్లి నార్లు పెంచుతున్నారు. సాగర్ ఎడమ కాలు కింద రైతులు సైతం వ్యవసాయానికి పనుల్లో నిమగ్నమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో ముందస్తు నాట్లు వేయాలని ఏరువాక పౌర్ణమి రోజు పనులు ప్రారంభించారు.

## విద్యారంగా అభివృద్ధిలో విజయలక్ష్మి సేవలు ప్రశంసనీయం

**అనంతగిరి ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేసిన రామరాజు విజయలక్ష్మి అభినందనీయురాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీతారామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబులు అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ హై స్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన విజయ లక్ష్మి అభినందన సభలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పురుషోత్తం, మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, సురేష్, స్థానిక నాయకులు భద్రారెడ్డి, రాఘవరెడ్డి, పుల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ ఎంఈఓ గోపయ్య, అప్పయ్య, పాఠశాల ఉపాధ్యాయులు మంగమ్మ, వి.సత్యనారాయణ, జయ, స్టాలిన్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

**అనంతగిరి ప్రభాతవార్త:**



నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ఉద్యానవన శాఖ అధికారి అనిత అనానరు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉద్యానవన శాఖ వారి సహకారంతో, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్‌వారు నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో పతాంజలి వారు ఆయిల్ ఫామ్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని, రైతులు ఎలాంటి అపోహాలకు పోకుండా ఆయిల్ ఫామ్‌తో తోటులు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతాంజలి మేనేజర్ హరీష్, కోదాడ డివిజన్ ఆఫీసర్ వెంకట్, క్షేత్ర సమాయకులు మట్టపల్లి నరేష్, జడ్పిటీసీ కొణతం ఉమా తదితరులు పాల్గొన్నారు.

కోదాడ
వార్త

## ఘనంగా ఏరువాక పౌర్ణమి

**నడిగూడెం,జూన్22, ప్రభాతవార్త :**



మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శనివారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని, గోమాతకు పూజలు నిర్వహించారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వెంకట్‌రెడ్డి, రామారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి గోపి, లింగారెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, గురువారెడ్డి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుల ఆశయాలను సాధించాలి

**నడిగూడెం,జూన్22, ప్రభాతవార్త :**



మండలంలోని రామాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కృష్ణసాగరపు రామారావు 5వ వర్ధంతిని శనివారం సీపీయం ఆధ్వర్యంలోనిర్వహించారు. ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీయం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు మాట్లాడుతూ.. భూమి, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం రామారావు ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. నడిగూడెం మండలంలో పారీట బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యేసయ్య, వీరబాబు వాసు, పనవ్, సౌభాగ్యం, రామానుజమ్మ, పద్మావతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి

**కోదాడ ప్రభాతవార్త:**



శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ, కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య పోటీలలో పట్టణానికి చెందిన కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు ప్రథమ బహుమతిని పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలలో కళాశాలకు చెందిన సాయి పల్లవి, పూజిత, అనురాధ, ప్రియ, ప్రిన్సి, హర్షిత, నిహారికలు పాల్గొని ప్రథమ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, డ్యాన్స్ మాస్టర్ నాగేశ్వరరావులు అభినందించారు.

## డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంక రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ధైద రవీందర్

ప్రభాతవార్త, నకిరేకల్:

ఉమ్మడి నల్లగొండ జిల్లా నూతన డిసిఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారత్సోవ కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధైద రవీందర్, ప్రవీన్ రెడ్డి, ఒంటెపాక నక్షత్, పందిరి సతీష్, కొమిరిశెట్టి వెంకటరమణ, శనగోని రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వినోదమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన జీడిమట్ల వినోదమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, చిన్ననారాయణ పురం మాజి కొత్త నర్సింహ్మా,చెర్వుగట్టు మాజి డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్: చిట్యాల రూరల్ 5

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుండబోయిన కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మృతుడి కటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం హాజరై కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, ఏర్పుల యాదయ్య, గుండెబోయిన నరసింహ, కాటం గణేష్, బైరవుని విజయ్, గుండెబోయిన మహేష్, గుండెబోయిన మచ్చగిరి, నూతి గణేష్, గోలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం

**నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారికి ప్రభుత్వ పధకాలను అందించిన ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిని అభినందిస్తూ ఆయనను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు శనివారం నల్లగొడంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సన్మానించి అభినందించారు.



## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : డివైఎఫ్ఐ

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని పరిశ్రమలలో స్థానిక యువతకు అధికంగా ఉద్యోగవకాశాలను కల్పించాలని నల్లగొండ జిల్లా డివైఎఫ్ఐ కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. వెలిమినేడు గ్రామంలోని పలు పరిశ్రమలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన యువజన సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిజి, డిగ్ర అర్హత కలిగిన స్థానిక యువతతో పాటు నిరుద్యోగులకు కూడా స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలను పరిశ్రమల యజమాన్యాలు కల్పించటం లేదని ఆరోపించారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పంది నరేష్, నాయకులు ఆడెపు రమేష్, గోలి సాయికిరణ్, అరూరి పవన్, ఆడెపు మహేస్,గడ్డం దత్తాత్రేయ, వీరమల్ల జితేందర్, నాని పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ ప్రకటన పట్ల హర్షం

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గం ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండల ఆరెగూడెం గ్రామంలో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పిశాటి మాధవరెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాచమల్ల జానయ్య, పాల కేంద్ర డైరక్టర్ అరూరి సునంద యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ నాగంపల్లి కిశోర్‌కుమార్, నందిపాటి నర్సింహ, జోగు నర్సింహ, సత్తయ్య, శ్రీను, దశరథ, తిరుమలయ్య, అరుణ్, పవన్, రాంప్రసాద్, బీరయ్య, శేఖర్, రంజిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి రామచంద్రంను పరామర్శించిన సిపిఎం నాయకులు

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి రాచమళ్ళ రామచంద్రంను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు శనివారం పరామర్శించారు. వట్టిమర్తి గ్రామంలోని రామచంద్రం నివాసానికి వెళ్ళి ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు శీలా రాజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరుగు యాదయ్య, బూరుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త



## నేడు కట్టంగూర్‌లో విద్యుత్‌సరఫరాలో అంతరాయం

కట్టంగూర్, జూన్ 22,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు కట్టంగూర్ సబ్‌స్టేషన్ పరిధిలోగల కట్టంగూర్, ముత్యాలమ్మగూడెం, కలిమెర, దుగినవెల్లి, బొల్లేపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి(ఏఈ ఆపరేషన్) ఆర్.ఎన్.జె.కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంక రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన గాజుల సుకన్య

ప్రభాతవార్త, నకిరేకల్:



ఉమ్మడి నల్లగొండ జిల్లా నూతన డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల వెంక రెడ్డి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అండ్ నకిరకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కేతపల్లి మండల అధ్యక్షులు కంపసటి శ్రీనివాస్ యాదవ్, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రభాతవార్త, నకిరేకల్:



స్థానిక నకిరేకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, ఇందిరాగాంధీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ బడులలో అందిస్తున్న ఉన్నత విద్యా, సౌకర్యాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మండల విద్యాధికారి మేకల నాగయ్య, స్థానిక కౌన్సిలర్లు, పెద్దలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత హెల్త్ చెకప్

నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త

మండలంలోని యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద నిర్వహిస్తున్న శ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్వీకుమార్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు.వైద్యులు డా॥పుల్లారావు మరియు ఇతర వైద్యులు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు.కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, క్లబ్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత సెలబస్ విద్యాహక్కు ఉల్లంఘనే

...గుర్రం వెంకటరమణ

చింతపల్లి,22జూన్,(ప్రభాతవార్త):



ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా సిలబస్ అమలు పరచడం విద్యాహక్కు చట్టం ఉల్లంఘన అవుతుందని అడ్వకేట్ ,ఆర్టీఐ కార్యకర్త గుర్రం వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ దేశ వ్యవస్థకైనా మూల స్తంభాలు ఒకటి సిలబస్,రెండు ఉపాధ్యాయులన్నారు. ఎస్‌సిఈఆర్‌టి (రాష్ట్ర విద్యా పరిశోధన,శిక్షణ సంస్థ) రూపొందించిన సిలబస్ కాకుండా ప్రైవేట్ పాఠశాలలలో సొంత సిలబస్ వాడటం అనేది చట్టాన్ని అతిక్రమించడమేఅవుతుందని తెలిపారు. ఇట్టి పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆయన ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలలో ఎటువంటి అర్హతలు, ట్రైనింగ్‌లు లేనటువంటి టీచర్స్ చే బోధన చేయిస్తున్నా రని ఆరోపించారు.సొంత సిలబస్ వాడటంలో రాష్ట్ర ప్రభుత్వాలకు , జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం ఎన్‌సిపిసిఆర్ హెచ్చరించిన విషయం కూడా గుర్తు చేశారు.ప్రభుత్వానికి అధికారులకు చిత్త శుద్ధి ఉంటే ఇప్పటికైనా జువైనల్ జస్టిస్ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం చింతపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలను ఎబి విపి ఆధ్వర్యంలో మండల విద్యాధికారిచే తనిఖీలు నిర్వహించగా, అర్హతలేని టీచర్స్ ,వారి ప్రైవేట్ పబ్లికేషన్‌వారి సిలబస్ అమలు పరుస్తున్నట్లు రుజువైందని,అయినా నేటికీ ఆయా పాఠశాలల మీద చర్యలు తీసుకోలేదన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.




## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

....చెల్లం పాండురంగారావు

మర్రిగూడ,22జూన్,ప్రభాతవార్త:అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన కలెక్టరేట్‌ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విదంగా అంగన్వాడీల వేతనం అమలు చేయాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యల పరిష్కారంకోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయండి

చండూరు,22జూన్,(ప్రభాతవార్త):



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియేసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న,అంగన్వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు.శనివారం స్థానికంగా వరు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజులు సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చిందని తెలిపారు.ఆ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విదంగా అంగన్వాడీలకు 18వేల వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10లక్షలు, హెల్పర్లకు 5 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం టీచర్‌కు లక్ష,ఆయాకు 50వేలు మాత్రమే చెల్లిస్తు ప్రభుత్వ చేతులు దులుపు కుంటుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంతా వేతనాలు పెంచాలని,ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ ,తదితర డిమాండ్‌లతో ఈ నెల 24న జరిగే ధర్నాలో అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.సునీత, బి.కేదారి, జి.జగదీశ్వరి, జి.మంగమ్మ, పద్మ, జ్యోతి, సత్తమ్మ, తారక, రమణ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

..ఎంపిడివో

మర్రిగూడ,22జూన్,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండలంలోని అంతంపేట గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన ఖాళీ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని, లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంపిడివో జెసి మున్నయ్య హెచ్చరించారు.అంతంపేట గ్రామంలో రైతువేదిక ముందు గల గ్రామ పంచాయతీకి అప్పగించిన ఖాళీ స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన స్థానిక ఎస్ఐతో కలసి అట్టి స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు.అక్రమంగా వేసిన పశువుల షెడ్ నిర్మాణాలను తొలగించాలని ,లేనిచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని, అన్ని గ్రామపంచాయతీలనుండి నోటీసులు జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంతంపేట పంచాయతీ కార్యదర్శి ,స్థానిక ఎంపిటిసి బంతిలాల్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేకుండా బస్సులను నడిపితే కేసు

...ఏఎంవిఐ మహేష్ కుమార్

చింతపల్లి,22జూన్,(ప్రభాతవార్త):




ఫిట్నెస్ లేకుండా బస్సులను నడిపితే కేసులు నమోదు చేస్తామని అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. చింతపల్లి మండల కేంద్రంలో శనివారం ప్రైవేట్ స్కూల్ బస్సుల రెన్యూవల్‌ను వెరిఫికేషన్ చేశారు. ఫిట్నెస్ లేని నాగార్జున గ్రామర్ హైస్కూల్ బస్సును సీజ్ చేసి జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ప్రారంభానికి ముందే బస్సులు ఫిట్నెస్ ఉండేలా చూసు కోవాలన్నారు. విద్యార్థులను ఇంటినుంచి పాఠశాలకు ,తిరిగి ఇంటికి చేర్చేవరకు భద్రంగా తీసుకెళ్లాలని సూచించారు. యజమానులు నిబంధనలను అతిక్రమిస్తే బస్సులను సీజ్ చేస్తామన్నారు.స్కూల్ మేనేజ్‌మెంట్ సరైన పత్రాలతోపాటు బస్సులను కండిషన్‌లో పెట్టుకొని బస్సులను నడపాలని అన్నారు.కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న డ్రైవర్‌లను నియమించుకోవాలన్నారు.తల్లిదండ్రులు కూడా డ్రైవర్ ప్రవర్తన,బస్సులు కండీషన్‌లో ఉన్నాయా లేవా అనేది చూసుకోవాలన్నారు.విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లదే అని అన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

చింతపల్లి,22జూన్,(ప్రభాతవార్త):




ప్రజా పాలనలో శుక్రవారం జరిగిన క్యాబినెట్ తీర్మాణంలో సిఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫి ఏకకాలంలో 2లక్షల రుణమాఫికి ఆమోదం తెలిపిన సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రెండు లక్షల రుణమాఫీ ఆమోదంతో రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపిటిసి సదానందం, కోఆప్షన్ జహంగీర్‌పాషా,మాజి ఉప సర్పంచ్ సలీం, మాజి ఎంపిటిసిలు కాసారపు శ్రీను,ఎలిమినేటి నరసింహ, గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ రవికుమార్,సిద్దిక్‌బాబా, రాధాకిషన్, గోవిందు గిరి,జగదీష్, సతీష్, నరేష్,శ్రావణ్,రామకృష్ణ,చింతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అవగాహన సదస్సు

చండూరు,22జూన్,(ప్రభాతవార్త):

చండూరు మండల పరిధిలోని ఇడికుడ గ్రామంలో హెరిటేజ్ ఫ్రూట్స్ లిమిటెడ్ కంపెనీవారు శనివారం గ్రామ మాజి సర్పంచ్ పాల్వాయి శ్రావణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహిచారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హెరిటేజ్ కంపెనీ రీజినల్ మేనేజర్ వర్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ పాల ఉత్పత్తికి పాడి రైతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలను గురించి వివరించి పలు సలహాలు,సూచనలు అందించారు. రైతులు పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధవహించి అధిక లాభాలు పొందాలని,అందుకు తగిన మెలకువలను తెలియజేశారు.ఇడికుడలో హెరిటేజ్ సెంటర్ నిర్వహణకు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ పాలసేకరణ అధికారి గోదపాటి శ్రీనివాసరావు, ప్లాంట్ మేనేజర్ ఆసోదు మహేష్‌బాబు, ఏరియా మేనేజర్ జ్యోతీశ్వర్‌రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, చండూరు,మునుగోడు, గట్టుప్పల్,మర్రిగూడ పాడి రైతులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్

మర్రిగూడ,22జూన్,(ప్రభాతవార్త):



అఖిల భారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పందుల శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు ఆయన రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్య చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు.కారుపోతుల సమ్మయ్యగౌడ్‌ను సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు.ఈ సందర్భంగా కూరెళ్ల వేములయ్య మాట్లాడుతూ రాబోయే కాలంలో గౌడ సామాజిక వర్గానికి , గీత కార్మికులను యువతను విద్యావంతులుగా ప్రోత్సహిస్తూ వారికి అన్ని విధాల సహాయ సహకాలు అందించాలన్నారు. సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటూ అభివృద్ధిపథంలో నడిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు పందుల మదన్‌మోహన్‌గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి రవీందర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




# పదవులు లేకున్నా ప్రజా సమస్యలపై పని చేయాలి

**: భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి**

రామన్నపేట, జూన్22 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజా ప్రతినిధులు పదవులు లేకున్నా ప్రజా సమస్యలను తీర్చడానికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ,సమస్యల సాధనకు కృషి చేస్తానని,కేంద్రం నుండి అధిక నిధులు కేటాయింపజేసి మండల అభివృద్ధికి పాటు పడతానని, గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తీర్చడానికి ప్రాధాన్యతనిస్తానని అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వంద పడకల స్థాయికి పెంచడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని తెలిపారు. పార్లమెంటు సమావేశాల అనంతరం సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచతప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే కొన్ని గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం కలిగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని




అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ,అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 90 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తపరిచారు. అడ్మిషన్లు పెరగడం కోసం ఉపాధ్యాయులు ప్రణాళికయుతంగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో పాఠశాలలపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎంపిడివోను ఎమ్మెల్యే ఆదేశించారు.

## ఉచిత వైద్య శిబిరం

చిట్యాల, జూన్ 22, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ 9వ వార్డులో డాక్టర్ రెడ్డీస్ వారి ఆధ్వర్యంలో వి కేర్ ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ బెల్లి సత్తయ్య మాట్లాడుతూ వైద్య శిబిరాలను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ జగిని బిక్షంరెడ్డి, ఆగు అశోక్, తిరుపతిరెడ్డి, కొలనుచెలిమి జంగయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ మరియు నోట్‌బుక్స్ బహుకరణ

కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కొండకిందిగూడెం పాఠశాలకు అల్లి సైదులు కంప్యూటర్ బహుకరణ మరియు మాజీ సర్పంచి మంజుల వేణు మాధవరెడ్డి, నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి మేక నాగయ్య పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మన పాఠశాల సర్వతోముఖాభివృద్ధి కోసం ఎన్నో విధాలుగా సహకరిస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యార్థులకు చిన్నప్పటి నుంచ కంప్యూటర్ అప్లికేషన్స్ పరిచయం చేయాలన్న గొప్ప సంకల్పంతో



గ్రామస్తులు అల్లి సైదులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మంచి ఆలోచనతో ఒక కంప్యూటర్ సిస్టం మరియు డిజిటల్ ప్రొజెక్టర్‌ని బహుకరించారు. అలాగే కొండకిందిగూడెం మాజీ సర్పంచ్ మంజుల వేణు మాధవరెడ్డి పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, హ్యాండ్ రైటింగ్ బుక్స్, పెన్సిల్, ఎరేజర్స్, క్రేయాన్స్, టేబుల్స్ బుక్స్ వారికి పాఠశాల విద్యార్థుల తరపున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి తరపున మా తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు అల్లి సైదులు, చెరుకుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. రాజేందర్‌ప్రసాద్, జెడ్పిహెచ్ ఇనుపాముల ప్రధానోపాధ్యాయులు ముషం వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు బచుపల్లి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మేటి తిరుమలేశు, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెరక ప్రభాకర్, కోట్ల సైదులు, సాగర్, కిన్నెర సైదులు, వంగూరి సైదులు, వెంకన్న, సిఆర్‌పి కంచర్ల మహేందర్ పాల్గొన్నారు.

## సేద్యం చేస్తున్న పేద రైతాంగానికి పట్టాలు ఇవ్వాలి: నూనె వెంకట స్వామి

కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:



ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ప్రభుత్వ భూములను సద్యేం చేస్తున్న పేదలకు భూ యాజమాన్య పట్టాలు ఇస్తానని ప్రకటించింది. వెనువెంటనే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వ భూపట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ భూములపై పేదలకు రాజ్యాంగం హక్కులు కల్పించింది. గత పాలకపక్షాలన్నీ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రైవేట్ శక్తులకు కైంకర్యం చేశాయి. కనీసం పేదలు సేద్యం చేస్తున్న భూములకైన ముందు పట్టాలు ఇచ్చి ఇది పేదప్రజల ప్రభుత్వం అని నిరూపించుకోవాని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి కోరారు. ఈ సమావేశంలో పిఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు గ్యార సాలయ్య, నాయకులు గ్యార లక్ష్మయ్య, మాచర్ల లింగయ్య, మామిడి బిక్షం, గుండె లింగయ్య, మామిడి నాగయ్య, దుర్గం పరశురాములు, బట్ట సైదులు, అనంతుల వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు పిహెచ్‌సి భూమిని వినియోగంలోకి తీసుకురావాలి

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)కు గతంలో గ్రామపంచాయతీ కేటాయించిన భూమిలో అందనంగా ఉన్న అరెకరం భూమిని ఆసుపత్రి అవసరాలకు గాను వినియోగం లోకి తీసుకువచ్చి ప్రహరీ గోడను నిర్మించాలని జిల్లా ఎంపిటిసి ఫోరం ఉపాధ్యక్షురాలు, వెలిమినేడు ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ, అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఆస్థలాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. గతంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికిగాను రెండెకరాల భూమిని వెలిమినేడు గ్రామ పంచాయతీ కేటాయించగా ప్రభుత్వం నిర్మాణం చేపట్టింది. కాని అరెకరం భూమిని వదిలేసి ఎకరంన్నర భూమిలోనే ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మాణం చేపట్టి ప్రహరీ గోడను నిర్మించారు. దీంతో ఆరోగ్య కేంద్రానికి కేటాయించి వదిలేసిన అరెకరం భూమిలో పలువురు వ్యవసాయ సాగుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. వెంటనే మిగిలిన ఆ అరెకరం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరాలకు వినియోగించుకోవాలని, కేటాయించిన రెండు ఎకరాల భూమి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని ఆమె అధికారులకు, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన దుబ్బ గోపాల్, జనపాల మహేష్, ఆశీర్వాదం, మర్రి యాదయ్యలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం మర్రి యాదయ్యకు రూ. 10వేలు, దుబ్బ గోపాల్, జనపాల మహేష్, ఆశీర్వాదాలకు రూ. 5వేల చొప్పున పంపించిన నగదును ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకులు బాధితులను పరామర్శించి నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పొలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్ధుడు, ఉయ్యాల నరేష్, జనార్ధన్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, పాకాల దినేష్, శ్రీనివాస్, శంకరయ్య, వెంకన్న, యాదయ్య, బిక్షం, స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి :ఎంపిపి

**రామన్నపేట, జూన్22 ప్రభాతవార్త** రామన్నపేటలో పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని స్థానిక ఎంపిపి పూస బాలమణి భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల భవనం అంతా కురుస్తుందని, సరిపడు డాక్టర్లు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ, అతిథిగృహం చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో మడిగెల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ఆమె తెలిపారు. రామన్నపేట రైల్వేస్టేషన్‌లో రద్దు అయిన రైళ్ళను పున ప్రారంభించాలని, భువనగిరి-చిట్యాల రోడ్డు వెంట సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మెమోరండం సమర్పించారు.



# ప్రభుత్వ గుర్తింపుతో నిబంధనలకు లోబడి ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వహణ

## -ప్రైవేట్ పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై అర్డీఓకు వినతి

*మిర్యాలగూడ, జూన్ 22 (ప్రభాతవార్త*

ప్రభుత్వ గుర్తింపు, ప్రభుత్వ నిబంధనలు లోబడి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, అహ్మద్,ఒరుగంటి శ్యామ్‌సుందర్, నర్సి రెడ్డి, వరప్రసాద్‌లు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు శనివారం పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, ఎంఇఓ బాలాజీనాయక్‌లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 80 పాఠశాలలు ఉన్నాయని, అందులో 20వేల మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ఐదువేల మంది ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. కుల సంఘాలు, రాజకీయ పార్టీలకు సంబంధించిన పలు విద్యార్థి సంఘాలు మా విద్యా సంస్థలకు నేరుగా వచ్చి మా అనుమతి లేకుండా యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 1/1994 ప్రకారం పదేళ్ల వరకు రెన్యూవల్ గుర్తింపు పొంది ఉన్నాయని,అనుమతి సమయంలో మా పాఠశాలలకు సంబంధించిన అన్ని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ప్రభుత్వానికి సమర్పించామన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలుగా అర్టిఐ పై చట్టం ప్రకారం మా పాఠశాలల సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని కోర్టు నుండి ఆర్డర్ ఉందన్నారు. సంఘాల నాయకులు పాఠశాలల వద్దకు రాకుండాచూడాల్సి ందిగా అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజు, శ్రీరామకవచం నాగరాజు, సాయి శ్రీనివాస్, చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్, వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

### -రైతులకు ఏకకాలంలో 2లక్షలు రుణమాఫీ ప్రకటించడం హర్షనీయం

### -కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి

*మిర్యాలగూడ, జూన్ 22 (ప్రభాతవార్త*





రైతు రుణమాఫీ ప్రకటించడం పట్ల కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2లక్షలురుణమాఫీ ప్రకటించడం రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికి 31 వేల కోట్ల రూపాయలనుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బడుగు బలహీనవర్గాలకు, రైతులకు మేలుచేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, సీనియర్ నాయకులు అవుల బుక్కారెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, ఐఎన్‌టియుసి అధ్యక్షులు చాంద్‌పాషా,అజయ్, మల్సూర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### -జిల్లా ప్రధానకార్యదర్శి పరంగి రాము



*మిర్యాలగూడ, జూన్ 22 (ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు కొనసాగాలని, అవినీతిరహిత సమాజం కోసం చెడు వ్యవసనాలకు యువత దూరంగా ఉండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి పరంగిరాము అన్నారు. శనివారం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటీఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ పోరాట స్ఫూర్తినిముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ ఎండి జలీల్, ఎస్.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ, పద్మ, మంజుల, త్రివేణి,సైదమ్మ, నాగమణి, నాయకులు శ్రీనివాస్‌రావు, ఉదయ్‌కుమార్, అదినారాయణతో పాటు మహేష్, ప్రసాద్,కిషన్‌లాల్, ఎండి నసీర్, సమీర్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### డిపిఓ సురేష్ కుమార్

*మోతె,22జూన్,(ప్రభాతవార్త:*



గ్రామాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని డిపిఓ సురేష్ కుమార్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. హుస్సేనాబాద్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం,వైకుంఠధామం,సాగ్రిగేషన్ షెడ్,వన నర్సరీలను ,హరితాహారం,శానిటేషన్‌ను పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలన్నారు.కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.గ్రామాలలో సిబ్బంది అవకతవకలకు పాల్పడినా,విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.




## జాకోబ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*మిర్యాలగూడ, జూన్ 22 (ప్రభాతవార్త*



దామరచర్ల మండలం తెట్టెకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి జాకోబ్ శనివారం మృతి చెందడంతోవారి పార్థివదేహానికి కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగునాయక్, మాలమహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి, శివ, నాగునాయక్, కిషన్, తాళ్లపల్లి నర్సయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు భూములు కాపాడాలని అమరణ నిరాహార దీక్ష

*మిర్యాలగూడ, జూన్ 22 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి పందిర్లపల్లి చెరువు భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుండిఅమరణ దీక్ష చేయనున్నట్లు మిర్యాలగూడ సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువునుమత్స్య శాఖ కమిటీ సభ్యులతో కలిసి శనివారం చెరువు ఆక్రమిత భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపందిర్లపల్లి చెరువు రోజు రోజుకు కబ్జాలకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు కబ్జాదారులపై చర్యలు తీసుకునేవరకు సభ్యులతో కలిసి అమరణ దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కె ఖాజా, అన్నపూరి శ్రీను, చెరువు సొసైటీ సభ్యులుగోపనబోయిన వెంకన్న, శ్రీనివాస్, నరేందర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి సన్మానం

*చండూరు,22జూన్,(ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన చివరి జిల్లా సమావేశం అనంతరం చండూరు ఎంపిపి అవ్వారి గీత శ్రీనివాస్‌ను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాలువాతో సన్మానించి షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రాపటానికి పాలాభిషేకం



**పెద్దఅడిశర్లపల్లి,జూన్ 22,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో వెనకడుగు వేసే వ్యక్తి కాదు రైతులకు అండదండగా ఉంటు రైతులను ఆదుకోనే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్ అన్నారు,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు శనివారం నాడు మండల పార్టీ అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్య అద్వర్యంలో మండలంలోని అంగడిపేట ఎక్స్-రోడ్డు వద్ద కోదాడ-జడ్చర్ల రహదారిపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రాపటాని ్నకి పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేబినేట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకే దఫాలో రుణమాఫి చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని అన్నారు,వ్యవసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయం పండుగల చేసుకునే విధంగా రైతులు అభివృద్ధి చెందేవిధంగా ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు,ఈ సందర్భంగా కాం గ్రెస్ నాయకులు,రైతుల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్‌రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసీ నారాయణ, మండల నాయకులు పాండునాయక్,ఆడేపు నర్సింహ్మా, చందునాయక్, శివాజీనాయక్, లింగయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, వీరమల్ల పరమేష,షేక్ అక్బర్,శేఖర్‌రెడ్డి ,బుయ్య కోటి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# రూ.2లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదు





**-నా సొంత ఊర్లోనే మిషన్ భగీరథ నీరు రావడం లేదు**

**-రాజకీయాలకతీతంగా జిల్లా అభివృద్ధి చేశాం**

**-రాష్ట్ర భవనాల, సినీఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**నల్గొండ అర్భన్, ప్రభాతవార్త ::**
గత ప్రభుత్వం వేలకోట్లు రూపాయలు ఖర్చు చేసిన జిల్లాలో చాలా గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, స్వయానా మా గ్రామమైన బ్రాహ్మణ వెల్లంలలోనే మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినీఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ పథకం కింద త్రాగునీరు అందడం లేదని, స్థానికులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి అధికారలుతో సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా నల్గొండ జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ, వ్యవసాయం, విద్యుత్, విద్య తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చర్చించింది. మిషన్ భగీరథ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా జూలై 4తో



ప్రస్తుత జిల్లా పరిషత్ కాలపరిమితి ముగియనందున శనివారం నిర్వ హించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యు లందరూ పెద్ద ఎత్తున హాజర్యరు. ముందుగా సమావేశానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ .. గత 5 సంవత్సరాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జిల్లా పరిషత్ కారనక్రమాలను, సమావేశాలను సజావుగా నిర్వహించడంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదితర అంశాలపై చర్చించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజాప్రతినిధులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు మాట్లా డుతూ.. గ్రామాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కాగా సమావేశానికి హాజరైన జడ్పిటీసీలు ఎంపీపీలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు శాలువా, జ్ఞాపకాలతో సన్మానించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్‌కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జెడ్పిసీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, జెడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు ఈ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన బోల్ల వెంకట్‌రెడ్డి

**-పాల్గొన్న రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటరెడ్డివెంకట్‌రెడ్డి**

**నల్గొండ, ప్రభాతవార్త ::**
నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బోల్ల వెంకట్‌రెడ్డి శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ళ వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రోడ్లు, భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ళ వెంకట్‌రెడ్డికి డీసీఎంఎస్ అధికారులు శాలువా కప్పి సన్మా నించారు. అనంతరం చైర్మన్ ఛాంబర్ వరకు మంత్రి తీసుకుని వెళ్ళి చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి ఎంపిక పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొళ్ళ వెంకట రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున జిల్లా సహకారం మార్కెటింగ్ సంఘం అభివృద్ధికి ఎళ్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను చైర్మన్‌గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రస్తుతం నల్గొం డడీసీఎంఎస్ పాలకవర్గంలో చైర్మన్‌గా దుర్గం పూడి నారాయణరెడ్డి, డైరెక్టర్‌గా గుడిపాటి సైదులు, ధనాపత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్.అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్యలు ఉన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



# జూన్ 28న కూచిపూడిలో మహా సుదర్శన నారసింహా యగం

**కోదాడ ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి, రామాలయం, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఈనెల 28వ తారీఖున యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ లక్ష్మీనరసింహచార్యులచే ఉదయం 8 గంటల నుండి మహా సుదర్శన నారసింహా యాగం వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు హనుమాన్ పాద సేవకులు, ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సుదర్శన నారసింహ యాగాన్ని వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్‌గా బోళ్ళ వెంకట్‌రెడ్డి

**కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా కోఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా కేతేపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బోళ్ళ వెంకట్‌రెడ్డిని జిల్లా బ్యాంకు చైర్మన్‌గా ఎన్నిక కావటం పట్ల కేతేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైన తర్వాత మండల కేంద్రానికి విచ్చేసిన బోళ్ళ వెంకట్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ఘనంగా స్వామి వారి మాస కళ్యాణం

**నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త**



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి తిధిని పురస్కరించుకుని స్వామి అమ్మ వార్ల మాస కళ్యాణోత్సవాన్ని స్వామి వారి మహామండపంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం కళ్యాణఘుట్టాలను వివరిస్తూ వేద మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణోత్సవాన్ని భక్తుల కనువిందుగా నిర్వహించారు. కార్యక్రమంలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు, భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా సుదర్శనయాగం, మాసకళ్యాణం

**నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త**
మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాలవేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రతినెల పౌర్ణమి రోజు నిర్వహించే సుదర్శన యాగం, స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అర్చకులు వేద మంత్రోచ్ఛరణల తో యాగాన్ని, కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మెహన్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంనుండే కాకుండా చుట్టుప్రక్కల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



## వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అంకురార్పణ, హోమం, మధ్యాహ్నం 12 గంటలకు ధ్వజారోహణం(గరుడ ముద్ద) కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, అర్చకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తిని సస్పెండ్ చేసిన ఈవో

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో అతి ముఖ్యమైన విభాగం అయిన లీగల్ అండ్ లీజెస్ విభాగమునకు సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తూ అధికారుల ముందస్తు అనుమతులు గానీ, ఏలాంటి సమాచారం గానీ తెలుపకుండా తన యొక్క విధులకు గైర్హాజరగుచూ కార్యాలయ ఫైల్స్ నిర్వహణకు, కోర్టుకు సంబంధించిన కేసుల నందు తీవ్ర ఆటంకం కలిగించినందుకు గాను ఎ.సత్యనారాయణ శర్మని విధుల నుండి సస్పెండ్ చేసినట్టుగా ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఇకపై తమ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోనబడుతుందని, ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు..

## పాల సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా రెండవసారి గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా గుండా ఆంజనేయులు, జేరిపోతుల చంద్రయ్యను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గుగులోతు ధూప్ సింగ్ నాయక్ వ్యవహరించారు. ఈ నూతన చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. మాజీ చైర్మన్ నరేందర్, డైరెక్టర్లు ఊర్లె రాజాలు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, ఇటికాల బాల నరసయ్య, కానుగు శీను, మాజీ డైరెక్టర్లు బర్మా చంద్రయ్య,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వాటర్ ఫిల్టర్ వేలంపాట

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ వాటర్ ఫిల్టర్‌ను శనివారం గ్రామ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ గుగులోతు దేశ నాయక్ ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. 2024-25 సంవత్సర కాలానికి గ్రామానికి చెందిన బెజ్జనమైన నర్సింలు రూ.47వేలకు వేలంపాటలో తీసుకున్నారు. ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద, ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు జైజైలు కొడుతున్నారని, వ్యవసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయం పండగల చేసుకునే విధంగా సీఎం చేశారన్నారు. రైతులను అభివృద్ధి చెందే విధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఆర్టీప అధికారులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి, బొమ్మలరామారం మండల కేంద్రాల్లో శనివారం భువనగిరి ఆర్టీఏ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఆనంద్ శ్యాంప్రసాద్, ఇమ్రాన్‌లు మాట్లాడుతూ.. సరియైన పత్రాలు లేని మూడు స్కూల్ బస్సులను, ఒక గూడ్స్ లారీ వెహికల్‌పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో హ్యాండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. వాహనదారులు వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, టాక్సీ, ఆర్‌సి, డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆటో వాహనదారులు తప్పనిసరిగా పది రోజుల్లో టాక్సీ సరియైన పత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆటోలో పరిమితి మించి మందిని ఎక్కించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, హోంగార్డులు మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాదోతు సుధాకర్ నాయక్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండ గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు సత్తెమ్మ మరణించడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదోతు సుధాకర్ నాయక్ మృతురాలి భర్త రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి బంజారా యూత్ అధ్యక్షులు నరేందర్ నాయక్, ధర్మేందర్ నాయక్, నరసింహ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, శ్రీకాంత్, నరేందర్, రాము, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ పరిధిలోని రాయిగిరిలో శ్రీరామ్ లలిత అనారోగ్యంతో మరణించడంతో శనివారం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈడులకంటి కర్ణాకర్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జీ ఫౌండేషన్ ద్వారా ఆమె కుటుంబ సభ్యులకి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉడత భాస్కర్, నల్ల మాస వెంకటేశ్వర్లు, బెజ్జంకి రామకృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గాయపాక పృథ్వీరాజ్, మెడబోయిన ప్రభాకర్, ఎరుపుల శివ, తుమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

పెన్‌పహాడ్,22జూన్,ప్రభాతవార్త:



ఈ 19,20 తేదీల్లో మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు సహకరించిన అందరికీ ధన్యవాదాల తెలయజేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణ తరగతులకు 345మంది ప్రతినిధులు పాల్గొన్నారని,పలువురు పలు అంశాలను బోధించారని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.ఈ శిక్షణ తరగతులకు అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి , రెండు రోజుల పాటు క్లాసుల నిర్వహణకు సహకరించిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి,గుంజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

పెన్‌పహాడ్,22జూన్,ప్రభాతవార్త:

విత్తనాల షాపుల యాజమాన్యం ,నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో విత్తనాల సరఫరా షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.నాణ్యత లేని విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్రయ విక్రయాలలో ఏవైనా తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం మాచారం గ్రామంలో పత్తి పంటల సాగును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, ఏఈవో గోపి,విత్తన డీలర్ హరీష్,రైతులు,పాల్గొన్నారు.

## బెల్లంకొండ సోమమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పటేల్

పెన్‌పహాడ్,22జూన్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజి మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీరాములు తల్లి బెల్లంకొండ సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు.పరావ ర్శించినవారిలో గుర్రం అమృతాతరెడ్డి, యాట ఉపేందర్, రనబోతు



శ్రీనివాస్‌రెడ్డి, పందుల నాగరాజు, వల్దాస్ దేవేందర్, షేక్ ఫరూక్, తండు శ్రీనివాస్‌గౌడ్,ధర్మానాయక్, బండి చెన్నరామకృష్ణ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# మాంటిస్సోరి పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త:

పుస్తకాల పేరుతో విద్యా వ్యాపారం అరికట్టాలని, విద్య హక్కు చట్టం అమలు చేయాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మాంటిస్సోరి ప్రైవేట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు అమ్మకాలు జరుగుతుండడంతో వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పుస్తకాలు తీసుకొని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వేముల నాగరాజు మాట్లాడుతూ.. విద్యా అనేది వ్యాపారంగా మలుచుకొని అంగట్లో సరుకుల్లా మాదిరిగా ఇష్టానుసారమైన ధరల ఫీజులతో పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఎక్కడ స్టేషనరీ పుస్తకాల అమ్మకాలు చేయొద్దని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఏమాత్రం ప్రభుత్వ నియమాలు నిబంధనలు పాటించకుండా పుస్తకాలతో బ్యాగులతో పాటు వేలకు వేలు దోచుకుంటున్నారన్నారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులను, పిల్లలకు పుస్తకాలు కొనుగోలు చేయాలంటే అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఒకటవ తరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాలకు రూ.3700 తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి వేలకు వేలు ఫత్రీజులు



కట్టాలంటే పేద మధ్యతరగతి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి శ్రీధర్ క్షేత్రస్థాయి తనిఖీ చేసి స్టేషనరీ బుక్కులు ఉన్నాయో సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మండల విద్యాధికారి స్పందించి వారి బృందంతో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేయడం జరిగిది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్, కార్యదర్శి సాయి వినయ్, చంద్రశేఖర్, పవన్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులు రాసిస్తే అంతే సంగతులు

**-వయో వృద్ధులకు టాస్కా జిల్లా అధ్యక్షుడు శెట్టి**

**బాలయ్యయాదవ్ హెచ్చరిక**

**-దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంఘంతో చర్చలు సఫలం**

**-త్వరలో మండల టాస్కా పూర్తి స్థాయి కమిటీ**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలోని తులసి కాటేజీలో యాదాద్రి దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ. వారసులకు తమ స్థిర, చరాస్తులు తొందరపడి ధారాదత్తం చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులకు, నిరాదరణకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ఆల్ ఈనియర్ సిటిజెన్స్ అసోసియేషన్(టాస్కా) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్ వయోవృద్ధులను హెచ్చరించారు. వయో వృద్ధుల సంక్షేమానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, సంఘ సభ్యత్వంతో పాటు ప్రభుత్వపరంగా గుర్తింపు కార్డులు వృద్ధులకు అందజేస్తామన్నారు. తులసి కాటేజీలో యాదాద్రి దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో టాస్కా బృందం వారితో చర్చలు జరిపింది. టాస్కాలో చేరేందుకు తమ విశ్రాంత ఉద్యోగులు సుముఖంగా ఉన్నారని సంఘం నాయకులు ఊడేపు నర్సింహారావు, శేషాచారి, యాదయ్య తదితరులు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అతి త్వరలో పూర్తి స్థాయి ఎన్నికలు టాస్కాకు నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. చర్చలు జరిపిన వారిలో జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి వెంకటేశం, మండల అధ్యక్ష, కార్యదర్శులు దీకొండ జోగయ్య, రాగి సహదేవ్‌తో పాటు పలువురు సీనియర్‌లు ఎం.నర్సింహారెడ్డి, జగన్మోహనాచార్య తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేట వార్త

# గడ్డిపల్లిలో సివిల్ సప్లయ్ అధికారుల తనికి

గరిడేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలంలో గడ్డిపల్లిలోని ఒక రైస్ మిల్లులో సివిల్ సప్లయ్ జిల్లా అధికారులు శనివారం రాత్రి తనికీలు నిర్వహించారు. మిల్లులోని రికార్డులను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వానికి అందించాల్సిన సిఎంఆర్ బియ్యం వివరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. 15వేల 794 టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా కేవలం 1270 టన్నుల బియ్యం మాత్రమే అందించారని, ఇంకా 14,524 టన్నుల బియ్యం అందించాల్సి ఉందని ఈవిషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తనికిలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మోహన్‌బాబు, డిఎం రాములు, హుజుర్‌నగర్, కోదాడు డిటిసిఎస్ అధికారులు రాజశేఖర్, రాంరెడ్డి, గరిడేపల్లి మండల తహసిల్దార్ కవితరెడ్డి, ఆర్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అయిల్‌పామ్ తోటల క్షేత్ర సందర్శనకు తరలి వెళ్లిన రైతులు

మద్దిరాల, జూన్ 22 ప్రభాతవార్త:



మెళుకువలు తెలుసుకునేందుకు మద్దిరాల మండలంకు చెందిన పలువురు రైతులు మునగాల, నడిగూడెం మండలంకు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఆయా మండలాల్లో అయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శనకు వెళ్లి అయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా పంటల సాగులో ఉండే కష్ట, నష్టాలు పంటల దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతుల నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి అయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు గంధసిరి భద్రాచలం, రైతులు పాక అమృతమల్లు, శేరి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి, లింగారెడ్డి, అవిలయ్య పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయ ఈవో ఎంపి లక్ష్మణ్‌రావుకు మాతృవియోగం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 22 ప్రబాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిదిలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న శ్రీఆదివరాహలక్ష్మినర్సింహా వేణుగోపాల స్వామి దేవాలయం కార్యనిర్వహణ అదికారిగా పని చేస్తు న్నఎంఎ .లక్ష్మణ రావు మాతృమూర్తి ఎంపి. నాగమాంబ శనివారం మరణించారు. ఈ సందర్భంగా ఆమె మృతిపట్ల బూరుగడ్డ దేవాలయ సిబ్బంది, భక్త మండలి తరపున సంతాపం వ్యక్తం చేస్తూ ఘన నివాళులు అర్పించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఆలేరు ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగం శనివారం పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్స్ ముందు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ ఇస్తానని మాటిచ్చి మడవదిప్పకుండా రుణమాఫీని శుక్రవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని, మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని, రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.. వ్యవసాయం దండుగాని చెప్పిన వారికి బుద్ధి చెప్పేలా వ్యవసాయం పండుగలా నిర్ణయాలు తీసుకుంటూ అన్నం పెట్టే రైతన్న అభివృద్ధి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రవేంత్ రెడ్డి మంత్రులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంఒల ఎంపీపీ గంధమల్ల అశోక్, యాదగిరిగుట్ట ఎంపీపీ చిర్ర శ్రీశైలం, కౌన్సిలర్ గుప్త శమంతా రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కట్టే కొమ్ముల సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, కాంగ్రెసన నాయకులు నీలం పద్మ వెంకటస్వామి, ఎమ్మెస్ విజయకుమార్, మంద లక్ష్మి, ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, కర్రే అజయ్, పర్రె రమేష్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం



ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక విఆర్ కళాశాలలో డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రమేష్, ఎస్ఐ వెంకట శ్రీను పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలించడం గురించి అవగాహన మార్గదర్శకాలు సూచించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైంది. డ్రగ్స్ అలవాటు మానవ శరీరానికి అత్యంత హానికరం, మానసిక క్షీణతకు దారి తీస్తుంది. యువత డ్రగ్స్‌కు బానిసలైతే కలిగే నష్టాలూ, అలవాటు పడకుండా దూరంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత దీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. కావున అడిక్ట్ అయినా వ్యక్తులతో కూడా జాగ్రత్తగా ఉండి హెల్ప్ లైన్ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, విఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప, సాగర్ రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, సురేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ తరపున మండల అధ్యక్షులు బొల్లపల్లి స్వామి, కార్యదర్శి కుంసోత్ శంకర్, గడుగు నరసింహ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 52,000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమం, వీధిలైట్లు, నీటి విడుదల, వైకుంఠధామాలలో చెత్తాచెదారం శుభ్రపరచడం లాంటి పనులు చేస్తు ఉన్నారని, వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాల వారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ పర్మినెంట్‌కు నోచుకోలేక, ఇన్సూరెన్స్ కూడా లేకుండా అతి తక్కువ జీతంతో (8000) చేస్తున్నారని, ఇకనైనా కొత్తగా వచ్చిన ప్రభుత్వం వీరిని ఆదుకొని కనీస వేతనం ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి ఒకేసారి రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం తెలిపిన సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయుటకు కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలపడంతో పది సంవత్సరాల రైతుల నిరీక్షణ ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, ఇరపాక నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

### ఎన్ఎస్‌యుఐ నాయకులు వినతిపత్రం అందజేత

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరులో ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుండే శివ ఆధ్వర్యంలో ఆలేరు మండల విద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుండే శివ మాట్లాడుతూ.. విద్యా అధికారులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపిస్తున్నారు. దౌర్జన్యమే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజులు, యూనిఫామ్, పుస్తకాల ఫీజులని, వివిధ రకాల పేరుతో తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఆలకుంట్ల దుర్గప్రసాద్, నాయకుడు వినయ్, దిలీప్, చింటూ, సన్నీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఐవిఎఫ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆహ్వానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రకాష్ గార్డెన్ నేడు జరగనున్న ఐవిఎఫ్ యాదాద్రి జిల్లా నూతన ఎమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, మురాశెట్టి రాజేశ్వర్ ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐవిఎఫ్ అతిరథ మహారథులు, ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు

### సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

వలిగొండ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్న సందర్భంగా శనివారం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సహదేవ్, వెంకన్న గౌడ్, ప్రభాకర్, మైసొల్ల యాదగిరి, సత్తిరెడ్డి, స్వామి, ప్రమోదు, వరుణన కుమార్, పాండు, జంగారెడ్డి, దేగల అంజయ్య, గణేష్, సాయికుమార్, రైతులు, పాల్గొన్నారు.



# క్రైస్తవ బరేల్ గ్రౌండ్ నిర్మాణ పనులు వేగవంతం

**- 1 ఎకరం స్థలం, రూ.50 లక్షల నిధులు కేటాయించిన మంత్రి ఉత్తమ్**

**- మంత్రి ఉత్తమ్ ఆదేశాలతో పనులు పరిశీలిస్తున్న అధికారులు, పాస్టర్లు**



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఒక ఎకరం స్థలంలో రూ.50 లక్షలతో నిరి ్మస్తున్న క్రైస్తవుల కమ్యూనిటీ స్మశాన వాటిక నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్షలో బాగంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంబంధిత అ ధికారులతో, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారని స్థా నిక నాయకులు తెలిపారు. 20 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తానని స్థానిక కాంట్రాక్టర్ తెలిపారు. నిర్మాణ పనులు పరిశీలించిన క్రైస్తవ అసోసియేషన్ నాయ కులు మాట్లాడుతూ క్రైస్తవుల కమ్యూనిటీ అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు క్రైస్తవ సమాజం ఎప్పటికీ మరువదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ సుధాకర్, పాస్టర్ గుండు శామ్యూల్, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ పీట ర్ హనోక్, పాస్టర్ జాన్‌పాల్, మీసాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 22 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున ్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండలపరిదిలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వరి ్కంగ్ ప్రెసిడెంట్ బాలాజీ, ప్రదాన కార ్యదర్శి రామకృష్ణారెడ్డి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, సీతారెడ్డి, మోర్తాల కృష్ణారెడ్డి, దేవిశెట్టి రామ్మూర్తి, నాగిరెడ్డి, అంతయ్య, నిర్మల, రేపాకుల కోటయ్య, పోతుల జ్ఞానయ ్య, ఉస్తేల సైదిరెడ్డి, వీరయ్య, బూరుగడ్డ గ్రామ పార్టీ అద్యక్షులు యరగాని బిక్షం, యరగాని గోపి, గురువులు, సైదులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల జూన్ 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డు గ్రోమోర్ షాప్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పరిదిలో ఈనెల 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్‌పహాడ్ రోడ్డు వెడలు ్పలో బాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ కింద, జాన్‌పహాడ్ రోడ్డు పరిదిలో ఎల్టీ విద్యుత్ స్థంభాలు మార్పు పనులు చేపడుతున్నందున గ్రోమోర్ షాప్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కింద ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం12 గం.ల వరకు విద్యుత్ నిలిపివేస్తున ్నట్లు కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మినీ స్టేడియం నిర్మాణానికి రూ.1 కోటి మంజూరు

**- హర్షం వ్యక్తం చేస్తున్న యువత, క్రీడాకారులు**

**- మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పాలకవర్గం**

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 22 ప్రబాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో యువత, క్రీడాకారులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇండోర్ స్టేడియం నిర్మాణం సాకారం కానుంది. గత బిఆర్ఎస్ పాలనలో క్రీడామైదానాలకు నిధులు కేటాయించినప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం వహించగా తాజాగా తెలం గాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో హుజూర్‌నగర్ ప్రాంతం నుంచి రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ముందుకు వెళుతున్న విషయం తెలిసిందే. నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలోనే హుజూర్‌నగర్ పట్టణాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి చేస్తూ_నే పట్టణ ప్రజలు, యువత, క్రీడాకారులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మినీ స్టేడియం నిర్మాణాని కి కృషి చేసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుండి రూ.1 కోటి నిధులు మంజూరు చేయించడం జరిగింది. హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో మినీ స్టేడియం నిర్మాణ పనులకు నిదులు మంజూరు కావడం పట్ల మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## హుజూర్ నగర్ వార్త

## విద్యార్థులకురూ.10 వేల విలువగల పుస్తకాలు, సామాగ్రి అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కీ.శే.పశ్య రాంరెడ్డి, పశ్య నర్సి ంహారెడ్డి ధనలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారులు పశ ్య ప్రవీణ్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువ గల నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, బాక్స్‌లు, ఇతర సామాగ్రి బహుకరించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య ధనుంజయ్, కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ, అమ ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పల్లా నాగలక్ష్మి, ప్రదానోధ్యాయులు ఎస్‌కె.మాబాషా, ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు.

## ఉత్సాహభరితంగా అరకల ఊరేగింపు ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 22 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాదారం, రేవూరు, కందిబండ, వివిధ గ్రామాల్లో శనివారం రైతులంతా అరకల ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వ హించారు. అరక దున్నే ఎద్దులను శుభ్రంగా నీటితో కడిగి పుసుపు, కుంకుమలు చల్లి అట్టి ఎద్దులపై రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రఘ్నుడు అను వివిధ పేర్లను పసుపు, కుంకుమలతో రాసి అట్టి ఎద్దులను అరక కట్టి పుర వీదుల్లో అరకలను ఏరువాక సాగారో అన్నా చిన్నన్నా.. నీ కష్టమంతా తీరునురో అన్నో, చిన్న న్నా అంటూ పాటలు పాడుకుంటూ ఊరేగింపులు నిర్వహించి విఘ్నేశ్వరస్వామివారిని ప్రార్థించి సకాలంలో మంచి వరా ్షలు కురవాలని, పాడి పంటలు పుష్కలం గా లభించాలని మొక్కుకున్నారు. తదుపరి తమ తమ భూములలో వ్యవసాయ పనులను ప్రారంభించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో రైతులు పాల్గొ న్నారు

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివా రం సందర్భంగా పల్లకీ సేవల ఉత ్సవం, సహస్రనామ అర్చనలు, విష్ణు పారాయణములు, పంచామృత అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచార్యులు అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.




# తెరువని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్

## ఎస్ఓ నిర్లక్ష్యం విద్యార్థినుల అవస్థలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలు తిరిగి ప్రారంభించి 22 రోజులు అవుతున్నప్పటికీ నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో ఉన్న బాలికల హాస్టల్ తెరవకపోవడం ఎస్ఓ నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థులలో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభానికి రెండు రోజుల ముందే హాస్టల్ వసతులను పరిశీలించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1న హాస్టల్‌ను తిరిగి ప్రారంభించాల్సి ఉండగా అక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిని మాత్రం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థునీలు కళాశాలకు హాజరవుతూ తిరిగి ఇంటికి వెళ్తున్నారు. రవాణా సౌకర్యం లేని విద్యార్థులు మాత్రం కళాశాలకు రావడానికి ఇబ్బందులు పడుతూ గైరాజరవుతున్నారని తెలిపారు. శుక్రవారం 14 మంది విద్యార్థినిలు కళాశాలకు హాజరై తిరిగి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఏడుగురు విద్యార్థులు కళాశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజనాన్ని ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. రోజులు గడుస్తుండడంతో కళాశాలలో పాటలు తప్పిపోతున్నాయని విద్యార్థులను ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకొని హాస్టల్‌ను ప్రారంభించాలని కోరారు.

### ఫోన్‌లో ఎస్ఓ వివరణ కోరగా

పాఠశాలలో మోటర్ కాలిపోయిందని, చిన్న చిన్న మరమ్మతులు ఉన్నాయని, అందుకే హాస్టల్ తెరవలేదని తెలిపారు. విద్యార్థినీలు ఎవరు హాస్టల్‌కు రాలేదని అన్నారు.

# 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

మద్దిరాల, జూన్ 22 ప్రభాతవార్త:



రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఉన్నటు వంటి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను యుద్ధ ప్రతిపాదికన పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) మద్దిరాల మండలం అధ్యక్షులు మరికంటి ఉపేందర్ అన్నారు. స్థానిక మద్దిరాల మండల కేంద్రంలో జూన్ 26న జరిగే కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలంటూ ముద్రించిన కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మరికంటి ఉపేందర్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బరితెగించి నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చి రాగానే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినప్పటికి నేటికి కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదు, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ గెజిట్‌లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాకుండా చాలా తక్కువ వేతనాలతో కుదించేసింది. ఇది కార్మిక వ్యతిరేక చర్యగా గత కేసీఆర్ ప్రభుత్వం 5 షెడ్యూల్ జీవోలను విడుదల చేసింది. కానీ యజమాన్యంల ఒత్తిడితో వాటికి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా తొక్కేసింది. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. కేజీబీవీ, మిషన్ భగీరథ, మోడల్ స్కూల్, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్‌వాడీ, కార్మికుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. వీరికి అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఎక్కువ శ్రమను చేయించుకుంటున్నారని, కనీసం పీఎఫ్, ఈఎస్ఐ లాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి పది లక్షలు, మ్యారేజ్, మెటర్నిటీ గిఫ్ట్‌లకు లక్ష రూపాయలు, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రం చేయడానికి స్కావెంజర్లని నియమించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం స్కావెంజర్లని రాష్ట్రంలో 32వేల మందిని తొలగించిందని హేయమైన చర్య అని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఏజెన్సీలు అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని కనీస వేతనాలు క్రమ క్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 26న సూర్యాపేట కలెక్టర్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు దీనికి పెద్ద ఎత్తున అన్ని రంగాల్లో కార్మికుల హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు నాగెల్లి రామనర్సయ్య, బిజిసి జిల్లా కమిటీ సభ్యులు మాదాసు యాదగిరి, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బరపటి శ్రీను, మండల ఉపాధ్యాక్షులు మాతంగి ఉపేలయ్య, మండల కమిటీ సభ్యులు ఉపేందర్, ఇర్గాల కిరణ్, విరబోయిన రాములు, గుండు సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా ఎంపీని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు

మద్దిరాల, జూన్ 22 ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మద్దిరాల మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పులిగిల్ల లింగన్న, సేవాదళ్ మండల అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్‌లు ఉన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

పెద్దపూర, జూన్ 22 ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో లావురి బాలు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పలు విద్యార్థుల హాజరు పట్టికతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ ఉన్నారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన లలిత్ కుమార్

శాలిగౌరారం ప్రభాతవార్త:



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రిలీజ్ చేసిన మెరిట్ లిస్టు ఫలితాలలో నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన గరిగంటి శంక రయ్య కుమారుడు గరిగంటి లలిత్ కుమార్ ఐదవ తరగతిలో ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణతై సీటు సాధించడం జరిగింది. సామాన్య కుటుంబంలో పెరిగి చదివి దేశ భద్రత సంరక్షణ కాపాడేటువంటి సైనిక్ స్కూల్లో సీటు రావడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఉన్నత విద్యా కొరకు సైనిక్ స్కూల్లో ప్రవేశించి చదువుతూ దేశభద్రత సంరక్షణలో పాల్గొనాలని కొనియాడారు.

## 11 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలంలోని రాజా నాయక్ తండలో మాలోత్ రంగమ్మ యొక్క ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు తిరుమలగిరి ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పట్టుబడి చేసి అట్టి పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన ధరావత్ బిచ్చ తండ్రి అనుమ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభం పొందుతున్నట్టు చెప్పాడు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### -తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

తుంగతుర్తి, జూన్ 22 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు, పేదల పెన్నిది, ఆపద్బాంధవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ ఈ క్యాబినేట్‌తో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు రావడం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో జోరుగా ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనస్ఫూర్తిగా కోరుకుంటూ తుంగతుర్తి నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుటకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యాచార బాధిత మహిళ కానిస్టేబుల్‌కు రక్షణ కల్పించండి

**-ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ తో మహిళా కానిస్టేబుల్ కు ప్రమాదం...!?**

**-ప్రభుత్వపరంగా తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి...**

**-జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు నివేదిక అందిస్తాం...**

**-దళిత సంఘాల ఆధ్వర్యంలో డీఎస్పీకి ఫిర్యాదు...**



*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఎస్సై ద్వారా అత్యాచారానికి గురైన మహిళా కానిస్టేబుల్ విషయంలో శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మావిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు పొట్ల పోచయ్య, ఆదివాసి దళిత మహిళ హక్కుల సంఘం మహిళా కన్వీనర్ కుడిమెట్ల సరస్వతిలు, మహిళా కానిస్టేబుల్ కు ఎస్సై ద్వారా జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించినట్లు తెలిపారు. కాళేశ్వరం పోలీష్ స్టేషన్ కు వస్తున్న బాధితుల పట్ల ఆయన వ్యవహరించిన తీరు పలువురిని అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా కానిస్టేబుల్ విషయంలో కూడా తనకు అధికారుల అండ ఉందన్న తెగింపుతో ఆమే పట్ల అమానుషంగా ప్రవర్తించారని కమిటి దృష్టికి తీసుకువచ్చారన్నారు. యావత్ సమాజం సిగ్గుపడే విధంగా, పోలీస్ డిపార్ట్‌మెంట్ కు కళంకం తీసుకువచ్చిన ఎస్సైని ఉద్యోగం నుంచి తొలగించడం తగిన శాస్త్రి జరిగిందన్నారన్నారు. కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి దృష్టికి సంఘటనకు సంబంధించిన పలు విష యాలను తీసుకువెళ్లామని, ఆమె కు రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

**-మహిళా కానిస్టేబుల్ కు రక్షణ కల్పించండి...**

కాళేశ్వరంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ కు ప్రమాదం జరిగితే దానికి బాధ్యుడు ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ భాధ్యుడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ, తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. బాధిత మహిళా కానిస్టేబుల్ కు తొలగించబడ్డ ఎస్సై ద్వారా ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా ఆమెకు నష్టపరిహారం చెల్లించాలని, ఆమెకు ఏ ప్రమాదం జరిగిన ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ బాధ్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పొట్ల పోచయ్య, ఆదివాసీ దళిత మహిళా హక్కుల కమిటీ, రాష్ట్ర అధ్యక్షురాలు సరస్వతి యువైఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన చిరంజీవి, చంద్రగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*పర్వతగిరి, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా రైతు రుణమాఫీ హామీతో రైతులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని రైతుల పక్షపాతిగా రుణమాఫీ పై సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సమావేశంలో తీర్మాణం చేయ్యడం హర్షనీయం అని జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంశానికి సంబందించి సిఎం మరియు క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, సోనియా మాట ఇస్తే శిలాశాసనమేనన్నారు. అదే తరహాలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అందుకే మంత్రివర్గం రుణమాఫీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 2018 డిసెంబర్ నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలన్నీ ఏక కాలంలో మాఫీ చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేకులు కోసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, కల్లెడ సొసైటీ డైరెక్టర్ జూల పల్లి గంగాధర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, రంగు జనార్ధన్, రంగు రంజిత్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, యాకుబ్ పాషా, రమేష్, యాకూ, రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని మాకూబ్, నరకుడు రవీందర్, బోట్ల వెంకన్న, పోకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కేసులపై సమీక్ష జరిపిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

*వరంగల్, ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమీషనర్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టీ కేసులపై సమీక్ష జరిపారు. శనివారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంకు చేరుకున్న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా కమిషన్ సభ్యులకు పుష్పాగుచ్చాలను అందజేసి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం కమిషన్ సభ్యులు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్పీ కేసుల వివరాలతో పాటు, బాధితులకు అందజేయాల్సిన నష్ట పరిహారంకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కోవడంతో పాటు పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్క రించడంతో బాటు బాధితులకు సత్వరమే నష్ట పరిహారాన్ని అందజేసే విధంగా అధికారులు చొరవ చూపాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అదనపు డీసీపీకి సూచించారు.



## ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ సరిహద్దులు స్తంభాలు ఏర్పాటు చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :** గిరిజన విశ్వవిద్యాలయం స్థలం చుట్టూ సరిహద్దు స్తంబాలు ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురుగా గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ ములుగు మండలంలోని జాకారం ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తరగతులు ప్రారంభ మవుతు న్నాయని తెలి పారు. 337 ఎకరాల స్థలాన్ని ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని, అందుకే సరిహద్దు స్థంబాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్, ఆర్.ఐ విజేందర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన గోవింద్ సింగ్

*పోచమ్మ మైదాన్, జూన్ 22, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో గెలుపొంది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్‌ని నగర పరిధిలోని 26వ డివిజన్‌కు చెందిన బిజెపి యువ నాయకుడు జాతీయ క్రీడా కారుడు గోవింద్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

**దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధిలో పైపులైన్‌కు మరమ్మతులు**


*పోచమ్మ మైదాన్, జూన్ 22, ప్రభాతవార్త*

వరంగల్ దేశాయపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలోని పైపులైన్ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున రెండు రోజుల (సోమ, మంగళశారం) నీటి సరఫరా ఉండదని, ఆ ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్, ఎల్‌బి నగర్, కాశీబుగ్గ, కంటి హస్పిటల్, ఎంజిఎం ఆస్పత్రి ఏరియా, కెంఎసి, మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషీమాతా కాలనీ, ఏరియా, హంటర్ రోడ్డు, చార్ బౌలి, గోవిందరాజు లగుట్ట, క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ఆర్‌టి ఏనుమాముల, ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలిచర్ల, ధర్మారం ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండడని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*రఘునాథపల్లి, ప్రభాతవార్త :*



విద్యార్థులు చదువుపట్ల ఇష్టత పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలాషా పురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అధి కారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని వసతులతో కూడిన విద్యను అందించేందుకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని, కేజీబీ విద్యాలయాలలో అత్యుత్తమమైన ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియచేశారు. విద్యార్థులు విద్యపట్ల ఇష్టత పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వందశాతం ఫలితాలోపాటు 10/10 జీపీఏ సాధించాలన్నారు. అనంతరం మండల అధికారులతో కలిసి పాఠశాల గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు నిద్రించే గదికి దోమలురాకుండా మెష్ ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ డీఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, డీఈవో కె. రాము, పంచాయతీరాజ్‌శాఖ డీఈ శ్రీనివాస్, కేజీబీవీ ఇన్‌చార్జి అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడిష్మన్

*పర్వతగిరి, జూన్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ మోడల్ స్కూల్ పర్వతగిరి నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆఫ్‌లైన్‌లో డైరెక్టుగా అడ్మిషన్ పొందగలరని పాఠశాల ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు. సోమవారం 24.06.2024 నుంచి నేరుగా పాఠశాల కార్యాలయంలో సంప్రదించగలరని ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు.

# పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**డిపిఓ పరీక్షకు 2025 మంంది అభ్యర్థులు**

**హెచ్‌డబ్ల్యూఓ పరీక్షకు 2,780 మంది అభ్యర్థులు**

**కోదాడ, సూర్యాపేటలో పరీక్షా కేంద్రాలు**

**పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు**

**అభ్యర్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలోని సూర్యాపేట, కోదాడలో డిపిఓ, హెచ్‌డబ్ల్యూఓ పరీక్షల నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ బృందాలు, ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 24 నుండి 29 వరకు కోదాడ, సూర్యాపేటలో నిర్వహించే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్షకు 2,780 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అదేవిధంగా డిపిఓ పరీక్ష ఈనెల 30 నుంచి జూలై 24 వరకు సూర్యాపేట, కోదాడ కేంద్రాలోల నిర్వహించే పరీక్షకు 2025 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి పరీక్షకు కోదాడలో నాలుగు కేంద్రాలు, సూర్యాపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. డిపిఓ పరీక్షకు కోదాడలో మూడు కేంద్రాలు, సూర్యాపేటలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక



సదుపాయాలను కల్పించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. పరీక్షల సమయంలో విధుల్లో ఉన్న అధికారులు సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళ్లాల్సి ఉంటుంది. అధికారులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలి. కేంద్రాలకు చేరుకునేందుకు అభ్యర్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. పరీక్షలకు హాజర్యే అభ్యర్థులు హాల్ టికెట్‌లతో పాటు గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలి. కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఆరోగ్య సమస్యలపై వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందాలని, ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, తదుపరి హాజరు శాతం పరిశీలించి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలని, అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా



చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటీ, ఆర్థో వార్డులను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన వాటిని ఒక నివేదిక రూపంలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సోత్తం, డాక్టర్ నర్సింహ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాద ఋషి విగ్రహం ఏర్పాటు



**గిరి ప్రదక్షిణలో భక్తులకు పూజించుకునే విధంగా ఏర్పాటు చేస్తున్న ఆలయ ఈవో**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి రోజు గిరి ప్రదక్షణ చేయడం ఆనవాయితీ. యాద ఋషి తపస్సుతో యాదాద్రిలో స్వామివారు స్వయంభువుగా వెలిశారని స్థల పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో స్వామివారి గిరిప్రదక్షిణ చేసే భక్తులు ముందుగా ఈ యాద ఋషిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి గిరి ప్రదక్షణ చేసేవారు. అయితే ఆలయ పునర్నిర్మాణంలో యాద ఋషి విగ్రహం రోడ్డు నిర్మాణంలో డివైడర్ మధ్యలో రావడంతో పునర్నిర్మాణం తర్వాత చాలావరకు భక్తులకు యాద ఋషిని పూజించుకోవడానికి వీలు లేకుండా పోయింది. ఈ స్వాతి నక్షత్రం నుండి ఆలయంలో పునర్వయభవం తెస్తూ స్వామివారి పూజలు భక్తులకు అనుగుణంగా గత పద్ధతులలో తీసుకువస్తున్న ఆలయ ఈవో భాస్కరరావు గిరి ప్రదక్షణలో యాద ఋషి విగ్రహం భక్తులకు అందుబాటులో లేదని గ్రహించి ఇగ్రహాన్ని భక్తులు గిరి ప్రదక్షిణ చేసే మార్గంలో పూజించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఈ క్రమంలో శనివారం యాద ఋషి విగ్రహం ఎక్కడ నిర్మించాలని స్థల నిర్ధారణ చేశారు. త్వరగా పనులు ప్రారంభించవలసిందిగా అధికారులను ఆదేశించారు. వచ్చే స్వాతి నక్షత్రం వరకు భక్తులు యాదరుషికి పూజలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు...



## లక్ష్యాలకనుగుణంగా కార్యాచరణ ఉండాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





**ప్రభాతవార్త, సూర్యాపేట:** మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపిఎంలు, సీసీలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రటరీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. మహిళలను ప్రత్యేక లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు, పాఠశాలలు తెరిచే సమయానికి ఏకరూప దుస్తులు అందించి జిల్లాకు మంచి పేరు తెచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి టి.రూపేందర్ సింగ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు పి.సరస్వతి, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెరవేరనున్న ప్రజల ఆకాంక్ష



**చిట్యాల, జూన్ 22, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీ ప్రజల ఆకాంక్ష నేటితో తీరనున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేయనున్నారని తెలిపారు. శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలు ఎదుర్కొంటున్న ఫ్లైఓవర్ సమస్యకు ఇన్నాళ్ళకు మోక్షం కలిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపిగా ఉన్న సమయంలోనే జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం కోసం అప్పటి కేంద్ర ఉపరితల శాఖ మంత్రి గట్కారి దృష్టికి తీసుకెళ్ళారని, ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచి రోడ్డుభవనాలు మంత్రిగా బాధ్యతలు చేపట్టి మళ్ళీ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నట్లు ఆయన వివరించారు. తన సొంత నియోజకవర్గ మాదిరిగా నకిరేకల్ నియోజకవర్గంలో ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణకు రూ. 100కోట్లు కేటాయించారని తెలిపారు. నీటిపారుదల, రోడ్లు భవనాలు శాఖల ఇద్దరు మంత్రులు మన జిల్లాకు ఉండడంతో వారి సహకారంతో నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన తెలిపారు. ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలో చివరి ఎకరం వరకు నీటిని అందించడానికి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. భువనగిరి చిట్యాల రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా అతి త్వరలోనే శాంక్షన్ కానున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.